విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

ఆదివారం 8, జూన్ -2025 4 పేజీలు

నేడు సోమేశ్వర ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన

విశాలాంధ్ర-అనంతసాగరం : అనంతసాగరం మండలం సోమశిల గ్రామంలోని శ్రీ కామాక్షి సమేత సోమేశ్వరాలయ పునర్నిర్మాణానికి శంకుస్థాపన ఆదివారం ఉదయం 11 30 నిమిషాలకు చేయనున్నట్లు శ్రీ కామాక్షి సమేత సోమేశ్వర ఆలయ వంశపార ధర్మకర్తలు ఉప్పల విజయ్ కుమార్, ఆలయ కార్య నిర్వహణ అధికారి ప్రసాద్ రెడ్డి శనివారం తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గం శాసనసభ్యులు, రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆదేశాల మేరకు శంకుస్థాపన కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. మండలంలోని ప్రజలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలిపారు.

ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

ఆర్టీసీ కాంప్లెక్స్ నిర్మాణానికి భూమి పూజ చేసిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి

విశాలాంధ్ర-కందుకూరు,వలేటివారిపల్లి :ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని దేవాదాయా ధర్మాదాయాశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొ న్నారు. కందుకూరు నియోజకవర్గంలో మంత్రి ఆనం సుడిగాలి పర్యటన జరిపారు. తొలుత కందుకూరు పట్టణ ప్రజల ఇలవేలుపు అంకమ్మతల్లి దేవాలయంలో మంత్రి ఆనం, ఎంఎల్ఎ ఇంటూరి నాగేశ్వరరావుతో కలసి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అంకమ్మ తల్లి దేవాలయ ఆవరణలో నిర్మించ తలపెట్టిన షాపిం గ్ కాంప్లెక్స్‌కు భూమిపూజ చేశారు. అనంతరం ఆర్‌టిసి ఆవరణలో షాపింగ్ కాంప్లెక్స్‌కు భూమిపూజ చేసి, నేరుగా చుండి గ్రామానికి చేరుకుని, చుండి నుండి కాకర్లపాలెం, చిన్నమ్మపాలెం, గాంధీ నగర్ వరకు నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభోత్సవం చేశారు. అక్కడ నుండి మాలకొండకు చేరుకుని నూతనంగా నిర్మించ తలపెట్టిన దార్మిటరీ, షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన అనంతరం శ్రీ లక్ష్మినరసింహ స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం కూటమి ప్రభు త్వం ఇటీవల ప్రవేశపెట్టిన నిత్య అన్నదాన ప్రసాదం పథకాన్ని స్వయంగా మంత్రి,

దేవాదాయ కమిషనర్ రామచంద్ర మోహన్, ఎంఎల్ఎలతో కలసి పరిశీలిం చారు. భోజనం రుచి, శుద్ధి తదితరాల గురించి భక్తులను అడిగి తెలుసుకున్నారు. అక్కడే భక్తులతో కలసి మంత్రి సైతం భోజనం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. అందువల్లే గతంలో కంటే 30 శాతం అధికంగా భక్తులు దేవాలయాలను దర్శించుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలోని అనేక దేవాలయాల పునర్నిర్మాణానికి 500 కోట్లు వ్యయం చేశామన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చే క్రమంలో ధూప దీప నైవేద్యాలకు పదివేల రూపాయలు ఇస్తున్నామన్నారు. అలాగే అర్చకుల సంభావనను 15 వేలకు పెంచామన్నారు. అదేవిధంగా దేవాలయాల పాలక మండళ్లలో బ్రాహ్మణ, నాయి బ్రాహ్మణ వర్గాలకు చెందిన ఇద్దరు సభ్యుల్ని నియమించే విధంగా చట్ట సవరణ చేసామన్నారు. వేదం చదివిన వారికి మూడు సంవత్సరాల పాటు నెలకు 3000 చొప్పున నిరుద్యోగ సంభావన మంజూరు చేసామన్నారు. దీనివల్ల 6 వేల మంది వేద పండితులకు లబ్ది కలుగుతుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలోని 6 - ఏ కేటగిరి లోని 148 ఆలయాలకు గాను 70 ఆలయాల్లో నిత్య అన్నదాన ప్రసాదం ప్రారంభించామన్నారు. ఇందులో మాల కొండ దేవస్థానం కూడా ఉన్నదన్నారు. వీలైనంత త్వరలో మిగిలిన వాటిలో కూడా ప్రారంభిం చిందేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అదేవిధంగా దేవాలయాల పూజాధికాలలో అధికారుల ప్రమేయం ఉండకూడదనేది ప్రభుత్వ నిర్ణయమన్నారు. అంకమ్మ తల్లి దేవాలయ పునః నిర్మాణ పనులు త్వరలో పూరి ఆలయ నిర్వహణ కష్టమైన నేటి పరిస్థితుల్లో పట్టణ నడిబొడ్డున ఉన్న అంకమ్మ తల్లి దేవాలయ ఆవరణ స్థలాన్ని ఆదాయ మార్గంగా మార్చే క్రమంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించాలని పట్టణ పెద్దలు, ఎమ్మెల్యే ఆలోచన చేశారన్నారు. ఇందులో

2

నేడు సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేక యోగా

విశాలాంధ్ర-నెల్లూరు: సీనియర్ సిటిజన్స్ కోసం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న యోగా కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున సీనియర్ సిటిజన్స్ పాల్గొవాలని జిల్లా కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ కోరారు. యోగాంధ్రలో భాగంగా ఆదివారం ఉదయం నెల్లూరులోని చిల్డ్రన్స్ పార్క్, ఏసీ సుబ్బారెడ్డి స్టేడియం, రామచంద్ర మిషన్ మూడు చోట్ల సీనియర్ సిటిజన్స్ కోసం యోగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శనివారం సాయంత్రం జిల్లా అధికారులు మున్సిపల్ కమిషనర్‌లు, ఎండిఓ లతో టెలీ ఆయన కాన్ఫరెన్స్ నిర్వహించారు. వాకర్స్ క్లబ్స్, ఓల్డ్ ఏజ్ హెూమ్స్, పెన్షనర్లు, జిల్లా అధికారులు,సిబ్బంది యోగా కార్యక్రమాల్లో పాల్గొవాలని ఆయన కోరారు. ద్యానం, ప్రాణాయామం, సూర్య నమస్కారాలు వంటి యోగా కార్యక్రమాలు చేయించాలని యోగా ట్రైనర్ లకు సూచించారు. 9 వ తేదీ ఉదయం యోగాంధ్ర బ్యానర్ తో ప్రతి గ్రామంలో,ప్రతి వార్డు సచివాలయం పరిధిలో యోగా ర్యాలీ నిర్వహించాలన్నారు. జిల్లా పరిషత్ లోని కంట్రోల్ రూమ్ నుండి మానిటర్ చేయాలని సీఈవో కు సూచించారు.

10వ తేదీ ఉదయగిరిలో యోగాంధ్ర

పర్యాటక ప్రదేశమైన ఉదయగిరిలో 10 వ తేదీ ఉదయం 7 గంటల నుండి 8 గంటల వరకు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించాలని , ఆ ప్రాంత ప్రజలు ఎక్కువగా భాగస్వామ్యం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా టూరిజం అధికారికి సూచించారు. జిల్లా అధికారులు కూడా ఉదయగిరి లో జరిగే యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొవాలన్నారు.

ఆనం వెంకట రెడ్డి విగ్రహ పునః ఆవిష్కరణ ఏర్పాట్లు

పర్యవేక్షించిన వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి, ఆనం విజయకుమార్ రెడ్డి, ఆనం రంగ మయూర్ రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: సింహపురి సేవా సమితి ఆధ్వర్యంలో పునః ఆవిష్కరించనున్న మాజీ మంత్రి స్వర్గీయ ఆనం వెంకటరెడ్డి విగ్రహ ఆవిష్కరణ ఏర్పాట్లను సీనియర్ నాయకులు వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి ఆనం విజయకుమార్ రెడ్డి ఆనం రంగ మయూర్ రెడ్డితదితరులు శనివారం సాయంత్రం పర్యవేక్షించారు. విగ్రహ ఆవిష్కరణకు సంబంధించి పనులు తుది దశకు చేరుకున్నాయని,ప్రజా నాయకులుగా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన లిదివంగత నేత ఆనం వెంకటరెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకు ఎనలేని సేవలు అందించారని ఈ సందర్భంగా వేమిరెడ్డి విజయభాస్కర్ రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఉదయం 10గంటలకు నగరంలోని స్థానిక రామలింగాపురం సెంటర్లో వెంకట రెడ్డి విగ్రహ పునః ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణతో పాటు పలువురు పుర ప్రముఖులు హాజరుకానున్నారని తెలిపారు.

హైరిస్క్ ప్రెగ్నెన్సీ మహిళలకు

నెల్లూరు మెడికవర్‌లో సురక్షిత కాన్పులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: హై రిస్క్ ప్రెగ్నెన్సీ మహిళలకు నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ లో సురక్షితంగా కాన్పులు జరిపే అత్యాధునిక వ్యవస్థ అందుబాటులో ఉందని హాస్పిటల్ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ వి. సీతాలక్ష్మి, గైనకాలజిస్ట్ డాక్టర్ పి. మంజూష తెలియజేశారు. ఈ వ్యవస్థలో హైరిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న మహిళ ఇతర రోగాలను కంట్రోల్ చేసే నిపుణులైన వైద్యులతో సహా, తల్లీ సురక్షితంగా ప్రసవించడం, బిడ్డ క్షేమంగా ఉండటం వరకూ చూసుకునే గైనకాలజీ వైద్యుల వరకూ అందరూ ఉంటారని పేర్కొన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ మహిళలు మెడికవర్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ అంటే ఏమిటి, దానికి గల కారణాలు, చికిత్సలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్సా విధానాలను మెడికవర్ సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ వి. సీతాలక్ష్మి, గైనకాలజిస్ట్ డాక్టర్ పి. మంజూషలు ప్రజల అవగాహన కోసం వివరించారు. సాధారణంగా గర్భం దాల్చిన మహిళలు ఎలాంటి సమస్య లేకుండా సాఫీగా బిడ్డను ప్రసవిస్తుంటారు. అయితే కొన్ని సందర్భాల్లో తల్లీ, గర్భంలోని బిడ్డ ఇద్దరికీ ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఉన్నాయి. ఈ క్రమంలో తల్లి, బిడ్డను ప్రసవించడం చాలా ప్రమాదకరం. కొన్ని సందర్భాల్లో తల్లి ప్రాణాలకు గానీ, మరి కొన్ని సందర్భాల్లో బిడ్డ ప్రాణానికి గానీ హాని జరిగే అవకాశాలు ఉంటాయి. దీన్నే హై రిస్క్ ప్రెగ్నెన్సీ అని అంటారని వైద్యులు తెలియజేశారు. దీర్ఘకాలిక వ్యాధులైన అధిక రక్తపోటు, గుండె జబ్బులు, కిడ్నీ వ్యాధులు, థైరాయిడ్ సమస్యలు, తదితర వ్యాధులున్న మహిళలకు ప్రెగ్నెన్సీ హై రిస్క్ అయ్యే అవకాశం ఉందని, అలాగే గతంలో నెలలు నిండకుండా ప్రసవించడం, గర్భస్రావాలు, పుట్టిన బిడ్డలో లోపాలు, సిజేరియన్ డెలివరీ చరిత్ర ఉన్నవారికి కూడా ప్రెగ్నెన్సీ హై రిస్క్ అయ్యే ప్రమాదం ఉందని వైద్యులు వెల్లడించారు. 17 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వారు, వయసు మీద పడ్డ వారు, ఎయిడ్స్, హెపటైటిస్, లైంగిక అంటు వ్యాధులు ఉన్న వారికి కూడా ఈ సమస్య వచ్చే అవకాశం ఉందన్నారు. ధూమపానం, మద్యపానం, మాదక ద్రవ్యాల అలవాటు ఉన్న

2

ఆలయాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి)

షాపులు నిర్వహించేవారు లీజు దారులే గాని హక్కుదారులు కాదన్నారు. హక్కుదారుగా కేవలం అంకమ్మ తల్లి అమ్మవారే ఉంటారని తెలిపారు. అమ్మవారికి నిత్య కైంకర్యాలతో పాటు ప్రతి సంవత్సరం జాతర నిర్వహించేందుకు అందరి అభిప్రాయాలు సేకరించి ఒక విధానం రూపొందిస్తామన్నారు.

మాలకొండ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మాలకొండ శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో నిర్మించిన అతిధి గృహాన్ని మంత్రి ప్రారంభించారు. నిత్య అన్నదాన ప్రసాదాన్ని స్వీకరిస్తున్న భక్తులతో మాట్లాడారు. భోజనం రుచి గురించి ఆరా తీశారు. ప్రస్తుతం ఒకసారి 300 మంది భక్తులు భోజనం చేసే అవకాశాలు ఉన్నాయని, త్వరలో ఒకేసారి వేయి మంది భక్తులు భోజనం చేసేందుకు అనుకూలంగా అభివృద్ధి చర్యలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ కే రామచంద్రరావు, అసిస్టెంట్ కమిషనర్ జనార్దన్ రెడ్డి , మాలకొండ ఆలయ ఈవో సాగర్ బాబు అంకమ్మ తల్లి దేవస్థానం ఈవో కార్తీక్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీనివాసులు, ఒంగోలు జిల్లా డైరీ మాజీ చైర్మన్ చల్లా శ్రీనివాసులు, పట్టణ పార్టీ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, గుడ్లూరు మండల పార్టీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు, కందుకూరు మండల పార్టీ అధ్యక్షులు నార్నే రోశయ్య, వలేటివారిపాలెం మండల పార్టీ అధ్యక్షులు మాదాల లక్ష్మీనరసింహం,అల్లం వెంకటేశ్వర్లు, మాలకొండ ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ చెరువుపల్లి మాల్యాద్రి,కాకుమాని హర్ష, వలేటి నరసింహ, చెరువుపల్లి సాంబయ్య,కామినేని అశోక్,చుండి గ్రామ పార్టీ అధ్యక్షులు చొప్పర రాఘవులు, మేకల అశోక్,మన్నం మాదవరావు, కామినేని అనిల్, నల్లబోతుల కొండలరావు, శనివారపు మాల్యాద్రి రెడ్డి, ప్రగడ మోహన్ రావు, కూడలి బాస్కర్ రావు, పాలేటి రవి,వార్డు, గ్రామ పార్టీ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

నెల్లూరు మెడికవర్‌లో సురక్షిత కాన్పులు

(మొదటి పేజీ తరువాయి)

వారికి కూడా ఈ సమస్య ఎదురయ్యే అవకాశం ఉందని చెప్పారు. గర్భంలో కవలలు, అంతకంటే ఎక్కువ మంది శిశువులు ఉండటాన్ని కూడా హై రిస్క్ ప్రెగ్నెన్సీగానే చూడాలన్నారు. గర్భం మోసే సమయంలోని చివరి నెలలో మావి గర్భాశయ ముఖ ద్వారాన్ని కప్పేస్తుందని ఆ సమయంలో కూడా ప్రసవం ప్రమాదకరంగా మారుతుందని డాక్టర్ వి. సీతాలక్ష్మి, డాక్టర్ పి. మంజూష వెల్లడించారు.ఇలాంటి హైరిస్క్ ప్రెగ్నెన్సీ ఉన్న మహిళలకు నెల్లూరు మెడికవర్ హాస్పిటల్ లో ప్రత్యేకమైన వైద్య సదుపాయాలు ఉన్నాయని డాక్టర్ వి. సీతాలక్ష్మి, డాక్టర్ పి. మంజూష తెలియజేశారు. తల్లి, గర్భంలోని బిడ్డ ఆరోగ్య స్థితిని నిరంతరం అంచనా వేస్తూ పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు. తల్లి, గర్భంలోని బిడ్డ పరిస్థితిని బట్టి ఎప్పటి కప్పుడు అధునాతనమైన అల్ట్రా సౌండ్ స్కాన్ లు, పీటర్ హార్ట్ మానిటరింగ్ పరీక్షలను నిర్వహిస్తామన్నారు. తల్లికి ఉన్న దీర్ఘకాలిక వ్యాధులను నియంత్రించడానికి క్రమంల తప్పకుండా మందులు ఇస్తూ, ఆరోగ్యకరమైన ఆహారం, సరైన బరువు నిర్వహణ, విశ్రాంతి ద్వారా తల్లికి ఒత్తిడి లేకుండా ఉపశమనం కల్పిస్తామని వెల్లడించారు. ప్రసవం సమయంలో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కోవడానికి ముందుగానే ప్రణాళికలను రూపొందిస్తామని, అవసరమైతే సీజేరియన్ ద్వారా డెలివరీ చేస్తామని తెలిపారు. నెలలు నిండకుండా బిడ్డ ప్రసవం అయ్యే సందర్భం, లేదా ఇతర సమస్యలతో బిడ్డ ప్రసవిస్తే, బిడ్డకు ప్రత్యేక సంరక్షణ అందించడానికి మెడికవర్ హాస్పిటల్ లో నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ అందుబాటులో ఉందని వెల్లడించారు. అవసరమైతే కార్డియాలజిస్టులు, న్యూరాలజిస్టులు వంటి ఇతర నిపుణులతో కలిసి పనిచేసే సదుపాయం మెడికవర్ లో ఉందన్నారు. హై రిస్క్ ప్రెగ్నెన్సీ అనేది ఆందోళన కలిగించే విషయమే అయినప్పటికీ మెడికవర్ హాస్పిటల్ లో నిపుణులైన వైద్య బృందం సరైన సంరక్షణ వైద్య సేవలతో తల్లులు ఆరోగ్యకరమైన బిడ్డలను సురక్షితంగా ప్రసవిస్తారని, హై రిస్క్ ప్రెగ్నెన్సీ అని నిర్ధారణ అయితే మెడికవర్ హాస్పిటల్ ను సంప్రదించి, సురక్షితంగా పండంటి బిడ్డను ప్రసవించాలని డాక్టర్ వి. సీతాలక్ష్మి, డాక్టర్ పి. మంజూష సూచించారు.

ఘనంగా బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర-మనుబోలు : మనుబోలు మండల వ్యాప్తంగా బక్రీద్ వేడుకలు ముస్లిం సోదరులు శనివారం ఘనంగా జరుపుకున్నారు. మనుబోలు ఈద్గాల వద్ద వేకువ జామున ముస్లిం సోదరులు చేరుకొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. మత గురువులు బక్రీద్ పండుగ విశిష్టతను ఈ సందర్భంగా వివరించారు. అదేవిధంగా మసీదుల్లో కూడా బక్రీద్ ప్రార్ధనలు నిర్వహించారు. మడమనూరు మసీదులో ముస్లిం సోదరులు బక్రీద్ వేడుకలు జరుపుకున్నారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం ఒకరికొకరు బక్రీద్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. అనంతరం ముస్లిం సోదరులు కుర్బానీ గావించారు మండల వ్యాప్తంగా బద్దివోలు వీరంపల్లి కాగితాలపూరు, కొలనుకుదురు, తదితర గ్రామాల్లో బక్రీద్ వేడుకలు వేడుకగా జరిగాయఈద్గా మసీదుల వద్ద పండుగ వాతావరణం నెలకొంది త్యాగాలకు ప్రత్యేకగా జరుపుకునే బక్రీద్ పండుగను ముస్లిం సోదరులు ఘనంగా జరుపుకోవడం గమనార్హం.

మ్యాన్యువల్ కౌన్సిలింగ్ లోనే బదిలీలు చేపట్టాలి

విశాలాంధ్ర-పోరుమామిళ్ల రూరల్ : అధిక సంఖ్యలో ఉన్న ఎస్జీటీ ఉపాధ్యాయులకు మ్యాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారానే బదిలీలు చేపడతామని ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టుకోవాలని ఉపాధ్యాయసంఘాల ఐక్యవేదిక నాయకులు యు.సుబ్రమణ్యం, ఒ.చెన్నయ్య,బి.రాంభూల్ రెడ్డి,కె.రామక్రిష్ణారెడ్డి డిమాండ్ చేశారు. పోరుమామిళ్ల రీజియన్ యందలి ఉపాధ్యాయసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పోరుమామిళ్లలోని ఎంఇవో ఆఫీసు దగ్గర నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న వారు మాట్లాడుతూ, ఉపాధ్యాయసంఘాలతో ప్రభుత్వం జరిపిన చర్చల్లో విద్యాశాఖ కార్యదర్శి,కమీషనర్ ఎస్జీటీలకు మ్యాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారానే బదిలీలు చేపడతామని స్పష్టమైన హామీ ఇచ్చి,ఇపుడు ఇచ్చిన హామీని తుంగలో తొక్కి వెబ్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేపట్టడానికి చర్యలు చేపట్టడం అన్యాయమన్నారు.బదిలీకి ధరఖాస్తు చేసుకున్న ఒక ఎస్జీటి ఉపాధ్యాయుడు వేల సంఖ్యలో వెబ్ ఆప్షన్లు పెట్టుకోలేక,అనుకున్న స్థానాలు పొందలేక అష్టకష్టాలు పడుతున్న పరిస్థితులలో మ్యాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.అలా కాక బలవంతంగా వెబ్ కౌన్సిలింగ్ నిర్వహించాలని చూస్తే,వెబ్ కౌన్సిలింగ్ ను బహిష్కరిస్తామన్నారు. ఏమాత్రం ఆర్థిక సంబంధం లేని బదిలీల విషయంలోనే ఇలా మోసం చేస్తే,ఇక మిగిలిన అంశాలలో ప్రభుత్వ వైఖరి ఏవిధంగా ఉంటుందో దీనిని బట్టే అర్థమవుతుందన్నారు. ఉపాధ్యాయులందరూ వెబ్ ఆప్షన్లు ఇవ్వకుండా నిరసనను తెలియజేయాలన్నారు. ఇచ్చిన మాటను తప్పి బలవంతపు బదిలీలు చేపడితే ఉపాధ్యాయసంఘాల సత్తా ఏమిటో చూపిస్తామన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం తమ నిర్ణయాన్ని పునఃసమీక్షించుకుని మ్యాన్యువల్ కౌన్సిలింగ్ ద్వారా బదిలీలు చేపట్టాలన్నారు. ఉపాధ్యాయులందరూ ఆదివారం జరిగే డిఇవో ఆఫీసు ముట్టడి కార్యక్రమంలో భారీ ఎత్తున పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు వి.వి.క్రిష్ణారెడ్డి, చంద్రహాసరెడ్డి, బాలరాజు, శ్రీనివాసులు, సత్తార్, ఈశ్వరరావు, జాషువా, గురయ్య, బాలచంద్ర, రమణ, పుల్లయ్య, వెంకటరెడ్డి, జయరామిరెడ్డి, ప్రదీప్, సిద్దారెడ్డి, భాష, చెన్నక్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధాని కృషి

విశాలాంధ్ర - శ్రీకాళహస్తి: వికసిత్ భారత్ లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ కృషి చేస్తున్నారని సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి అన్నారు. బీజేపీ తిరుపతి జిల్లా అధ్యక్షులు సామాంచి శ్రీనివాస్ అధ్యక్షతన జిల్లా పార్టీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సన్నారెడ్డి దయాకర్‌రెడ్డి, కార్యదర్శులు కోలా ఆనంద్, మునిసుబ్రహ్మణ్యం పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రధానమంత్రిగా నరేంద్రమోదీ 1 సంవత్సరాలుగా సేవ, సుపరిపాలన, అభివృద్ధి, వికసిత్ భారత్ లక్ష్యంగా పనిచేస్తున్నారన్నారు. పర్యావరణ పరిరక్షణకు జిల్లా స్థాయిలో ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలనానరు. డాక్టర్ శ్యామప్రసాద్ ముఖర్జీ వర్థంతి సందర్భంగా బలిదాన్ దివాస్‌ను వీధివీధలో నివాళులు అర్పించాలన్నారు. ఎమర్జెన్సీ 50 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా నాటి ప్రధానమంత్రి ఇందిరాగాంధీ చేసిన దేశప్రజల అణచివేత దోరణి, మాట్లాడిన వారిని అన్యాయంగా జైలుకు పంపించడం వంటి విషయాలను నేటి ప్రజలకు తెలియాలన్నారు. ఈ కార్యక్రంమలో బీజేపీ నాయకులు ఎస్ఎస్ఆర్ నాయుడు, కంద్రిగ ఉమ, పనబాక కోటేశ్వరరావు, జిల్లా మాజీ అధ్యక్షులు చంద్రప్ప, జిల్లా పదాధికారులు, వివిధ మండలాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

సత్యవేడులో భక్తి శ్రద్ధలతో బక్రీద్ పండుగ

విశాలాంధ్ర-సత్యవేడు: సత్యవేడులో ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో బక్రీద్ పండుగను జరుపుకున్నారు.ముస్లింల పర్వదినం బక్రీద్ను పురస్కరించుకొని శనివారం మండలంలోని పలు మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.తమకు ఉన్న దాంట్లో నుంచి ఇతరులకు పంచి పెట్టాలన్న ధాతృత్వ స్ఫూర్తిని బక్రీద్ పండుగ తెలియజేస్తుందని ఈ సందర్భంగా స్థానిక మసీదు ఇమామ్ షకీల్ అహ్మద్ఖాన్ తెలియజేశారు.ఇందులో భాగంగా సత్యవేడు పట్టణంతో పాటు దాసుకుప్పం,శిరణంబూదూరు,ఏఎంపురం గ్రామాల్లోని మసీదుల్లో సైతం ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈదుల్ జుహా నమాజు చదివి దువా ప్రార్థనలు చేశారు.బక్రీద్ పండుగ నేపథ్యంలో స్థానిక మసీదులో ఇమాం షకీల్ అహ్మద్ పవిత్ర ఖురాన్ సూక్తులను పఠించి అల్లా శాంతిసందేశాలను వినిపించారు. సమాజంలో దురాచారాలను రూపుమాపి,బలహీన వర్గాల అణచివేతను వ్యతిరేకించి. పేదప్రజల కోసం జీవితాన్ని త్యాగం చేసిన హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతికి గుర్తుగా ప్రపంచ వ్యాప్తంగా బక్రీద్ పండుగ నిర్వహించుకుంటారని తెలిపారు.ముత్తవల్లి సుల్తాన్ బాయ్,కమిటీ సభ్యులు షాహ హమీద్, గప్పార్ బాయ్, పక్రుద్దీన్, హాకీబ్,జుబేర్ మౌలానా, మహ్మద్బాయ్ గ్రామస్తులకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రతిభ అవార్డులు కు ఎంపికైన శ్రీవాణి, మధు కళాశాల విద్యార్థులు

విశాలాంధ్ర-పలమనేరు: ఆంధ్రప్రదేశ్ ఇంటర్మీడియట్ బోర్డు వారు విడుదల చేసిన ప్రతిభ అవార్డ్స్ లిస్టులో మధు మరియు శ్రీవాణి విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు రాష్ట్ర స్థాయిలో మార్కులు సాధించిన ముగ్గురు ఎంపికయ్యారని కళాశాల కరస్పాండెంట్ కృష్ణమూర్తి రెడ్డి తెలిపారు. ఎంపికైన విద్యార్థులలో బైపిసి గ్రూపుకు చెందిన ఎస్.అల్బిన్ 1000 మార్కులకు గాను 989 మార్కులు, ఎంపీ సి గ్రూప్ కి చెందిన మోక్షజ్ఞ 1000 మార్కులకు గాను 983 మార్కులు, సి ఈ సి గ్రూప్ చెందిన 1000 మార్కులకు గాను 970 మార్కులు సాధించారు. వీరికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం వారు విజయవాడలో ప్రతిభ అవార్డును అందించినట్లు తెలిపారు. ఎంపికైన విద్యార్థులను కళాశాల ప్రిన్సిపల్ సిపి శ్రీవాణి గారు మరియు అధ్యాపక బృందం, తల్లిదండ్రులు అభినందించారు.

వివిధ పంటలలో లాభసాటి సాగుకోసం సూచనలు

విశాలాంధ్ర - చౌడేపల్లి : మండలలోని దుర్గసముద్రం రైతు సేవా కేంద్రలో కలికిరి,కృషి విజ్ఞాన కేంద్రం సమన్వయకర్త డా.కె. మంజుల ఆధ్వరంలో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యసాయాధికారిణి వి.జ్యోతమ్మ మాట్లాడుతూ వేరుశనగలో అధిక దిగుబడుల కోసం పాటించాల్సిన పద్ధతులైన విత్తన మోతాదు, విత్తనం శుద్ధి,కలుపు నివారణ, యూరియా, సూపర్ ఫాస్ఫేట్, పాటూష్, జిప్సం యొక్క ప్రాముఖ్యతను రైతులకు వివరించారు.డా? వై. పీరు సాహెల్ (సస్య రక్షణ విభాగు శాస్త్రవేత్త, రైతులు అడిగిన టమోటలో వడలు తెగులు నివారణ చర్యలు వివరించారు.వడలు తెగులు నివారణగా ట్రైకోడర్మా 2 కిలోలు మరియ 100 కిలోల పశువుల ఎరువులో కలిసి ఆఖరి దుక్కులో వేయాలని,పంట దశలో వున్నపుడు ట్రైకోడర్మా ఒకలీటరు 200లీటర్ల నీటిలో కలిపి మొక్క మొదళ్ళు తడిచేటట్లు పోయలని సూచించారు.సెరికల్చర్ టెక్నికల్ అసిస్టెంట్ రమణ మాట్లాడుతూ పట్టు పురుగులు పెంపకం లో ప్రభుత్వం ఇస్తున్నట్లు వంటి పథకాలను గురించి వివరించారు.అలాగే సబ్సిడీ గురించి తెలియజేశారు. కార్యక్రమంలో గ్రామీణ వ్యవసాయ సహాయకులు నవీన్, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ నంద కుమార్,మరియు రైతులు, పాల్గొన్నారు.

త్యాగానికి ప్రతీక బక్రీద్..

విశాలాంధ్ర-చౌడేపల్లి: మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా బక్రీద్ పండగ ఈద్గాలలో నిర్వహించారు. బక్రీద్ పండగ హజ్రత్ ఇబ్రహీం త్యాగనిరతికి ప్రతీకగా నిర్వహించుకునే బక్రీద్ సందర్భంగా ముస్లిం సోదర సోదరీమణులకు ‘ఈద్ ముబారక్’. త్యాగ బుద్ధిని,నిజమైన భక్తిప్రపత్తులు కలిగి ఉన్నవారే దైవకృపకు పాత్రులు అవుతారు అనే సూక్తిని బక్రీద్ మనకు తెలియజేస్తోంది. నేటి ఆధునిక కాలంలో సాటి మనిషిని ప్రేమించేవారే నిజమైన దైవభక్తులుగా చెప్పవచ్చు. హజ్రత్ ఇబ్రహీం స్ఫూర్తిగా అందరూ సాటివారిని ఆదరిస్తూ సహృదయంతో ముందుకు సాగాలి. ముస్లిం సోదరులు నమాజ్ చదువుకొని ఒకరికొకరు అలింగనం చేసుకున్నారు. ముస్లిం సోదరులకుబక్రీద్ పండగ శుభాకాంక్షలు తెలిపారు

సాయి శ్రీ చైతన్య జూనియర్ కళాశాల విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర - గంగవరం : ఇంటర్మీడియట్ అడ్వాన్స్డ్ సప్లిమెంటరీ మరియు ఇంప్రూవ్మెంట్ పరీక్షల ఫలితాలలో సాయి శ్రీ చైతన్య కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ర్యాంకులను కైవసం చేసుకున్నారు. బైపిసి గ్రూపులో హారిక రెడ్డి, ఇక్రా అను ఇద్దరు విద్యార్థినులు (435/440) మార్కులను సాధించి రాష్ట్రస్థాయిలో రెండవ ర్యాంకును పలమనేర్ అసెంబ్లీ నియోజకవర్గస్థాయిలో మొదటి స్థానాన్ని కైవసం చేసుకున్నారు. వీరిద్దరి తర్వాత ఇదే గ్రూపులో తౌఫిక్,శశికళ అను ఇద్దరు (434/440) మార్కులు సాధించారు. ఇంకా సీఈసీ గ్రూపులో మనీషా అను విద్యార్థిని (491/500) మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమమైన ర్యాంకును సాధించింది. ఎంపీసీ గ్రూపుకు చెందిన దేవి శ్రీ మరియు జాహ్నవి అను ఇద్దరు విద్యార్థినిలు (465/470) మార్కులు మరియు ఎంఈసి గ్రూపు నందు కీర్తి అను విద్యార్థిని (483/500) మార్కుల సాధించి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమమైన ర్యాంకును సాధించారు. ఇంకా కళాశాలకు చెందిన చాలామంది విద్యార్థినీ విద్యార్థులు వారికి మార్చి నెలలో వచ్చిన మార్కుల కన్నా ఈసారి ఇంకనూ ఎక్కువ మార్కులను సాధించారు.

వెబ్ కౌన్సిలింగ్‌ను బహిష్కరించండి -డాక్టర్ చేమూరు

విశాలాంధ్ర -రాపూరు: సెకండ్ గ్రేడ్ టీచర్స్‌కు సిఎస్ఈ ఏపి వారు మోన్యువల్ కౌన్సిలింగ్ నిర్వహిస్తామని మాటిచ్చి యిప్పుడు మాట తప్పడం ఎంతవరకు సమంజసం అని మహా జన టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డా. చేమూరు మస్తాన్ మాదిగ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దూడల పెంచలయ్య ఒక సంయుక్త ప్రకటనలో ఆవేదన వ్యక్తచేశారు. యిచ్చిన మాట నిలబెట్టుకోకుండా వెబ్ కౌన్సిలింగ్ అమలుచేయుటకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో తగు ఉద్యమ కార్యాచరణ కొరకు రాష్టంలోని అన్ని గుర్తింపు సంఘాలు, రిజిస్ట్రేషన్ సంఘాల నాయకత్వంలో ఉద్యమబాట చేపడతమాని తెలిపారు. సెకండ్ గ్రేడ్ ఉపాధ్యాయులకు యిచ్చిన మాట తప్పుతూ బలవంతంగా వారి మీద వెబ్ కౌన్సిలింగ్ విధా నాన్ని రుద్దడం అత్యంత దురదృష్టకరమన్నారు. ప్రమోషన్ రిజర్వేషన్లలో ఎస్‌సిల వాటా ఉమ్మడిగా 15 % కాకుండా అడిక్వీసీ ప్రకారం ప్రమోషన్ జరిపినట్లయితే ఎస్ సి కులాలలో అసమానతలు తొలగి ఎవరి వాటా వాళ్ళకి వస్తుం దని డా. చేమూరు మస్తాన్ మాదిగ చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం చేసిన తప్పిదం వలన హెడ్‌మాస్టర్ ప్రమోషన్లలో రాష్ట్రం మొత్తం మీద 200 పైచిలుకు మాదిగ ఉద్యోగస్తులు నష్టపోయారన్నారు. ఈ సందర్భంగా అడిక్వీసీ అమలు కాకుండా మాదిగ ఉద్యోగస్తులకు అన్యాయం జరుగుతున్న తరుణంలో పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుని కలిసి మహాజన టీచర్స్ అసోసి యేషన్ తరుపున వినతిపత్రం యిస్తామని తెలియజేసారు.

వేతనంపై ర్యాలీల ద్వారా అవగాహన

విశాలాంధ్ర -రాపూరు: మండలం జోరేపల్లి గ్రామపంచాయతీలో డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కమిషనర్ సూచనల మేరకు సామాజిక తనిఖీ సమస్థ డైరెక్టర్ జి శ్రీకాంత్ పర్యవేక్షణలో సామజిక తనిఖీ బృందం ఇన్ఫర్మేషన్ ఎడ్యుకేషన్ అండ్ కమ్యూనికేషన్ బృందం గ్రామ స్థాయిలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో వేతన దారుల హక్కులు,సౌకర్యాలు, రాజు లేని అంశాలు, వేతన రేటు గురించి ఎంపిక చేయబడిన పనులు, ప్రాముఖ్యత గురించి ర్యాలీల ద్వారా పిఆర్‌ఏ మ్యాపింగ్ ద్వారా ఊరు పనితీరులో భాగంగా గత ఆర్థిక సంవత్సరంలో జరిగిన పనుల వాటికైన ఖర్చులను స్కూల్ గోడపై అందరూ తెలుసుకునే విధంగా వ్రాశారు. ఐఈసి సోషల్ ఆడిట్ ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్క కుటుంబానికి వందరోజులు పూర్తిచేసుకునే ప్రతి ఒక్క కుటుంబం రోజు వారి వేతనం రూ.307 పొందేటట్టు చేయడం అవగాహన కల్పించారు ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ వెంకటేశ్వర రెడ్డి, జనసేన పార్టీ రాపూరు మండల వీర మహి ళా అధ్యక్షురాలు కస్తూరి,ఏపిఓ చం ద్రయ్య టిఏ,ఎఫ్ఏ మరియు సోష ల్ ఆడిట్ ఎస్ఆర్ పిలు,జేఎస్‌రాజు సిఆర్ఎన్ మూర్తి. వై.లక్ష్మీనారాయణ. బి కన్నా రెడ్డి, డిఆర్పీలు ఏ.శివప్రసాద్ జి. సుబ్రమణ్యం కేసి.సుబ్బరాయుడు డి. మల్లికార్జున, ఎం.మల్లికార్జున ఎస్.రవీంద్ర పి. గంగప్ప పాల్గొన్నారు.

భక్తి శ్రద్దలతో బక్రీద్ పండుగ

విశాలాంధ్ర-రాపూరు: త్యాగం, సహనం, ఐకమత్యానికి ప్రతీక అయిన బక్రీద్ పండుగను రాపూరు మండలంలో అత్యంత భక్తి శ్రద్దలతో జరుపుకున్నారు. సామాజిక నమాజ్ కోసం ముస్లింలు పెద్ద మసీద్ నుండి ఊరేగింపుగా పుర వీధుల్లో నమాజ్ చదువుతూ ఈద్గాకు చేరుకున్నారు. అక్కడ మౌలానా ధార్మిక ఉపన్యాసం చేస్తూ, బక్రీద్ పండుగలోని ఆధ్యాత్మిక విషయాల ను వివరించారు. అనంతరం ము స్లింలు ఒకరికొకరు ఆలింగనం చేసుకున్నారు. తమ పూర్వీకుల పేరిట చాలా మంది ఖుర్బాని ఇచ్చి ఆ మాంసాన్ని బంధువులు, పేదలకు పంచి పెట్టారు. పండుగ కోసం సొంతూళ్లకు చేరిన పిల్లలు, బంధువులు రాపూరు లోని అత్యధిక ముస్లింల ఇళ్ళు కళ కళ లాడాయి. చాలా మంది తమ ఇళ్లలో స్నేహితులకు విందులు ఏర్పాటు చేసారు. రాపూ రుతో పాటు పెనుబర్తి, ఓబులా యపల్లి గ్రామాల్లోను పండుగ నమాజును ఈద్గాలలో ఆచరించారు.రాపూరు స్థానికులు,మండలంలోని ముస్లీం లందరు,రాపూరు స్థానికులు టిడిపి తిరుపతి పార్ల మెంట్ నెల్లూరు జిల్లా మైనారటీ ఉపాధ్యాక్షులు షేక్ ముక్తార్, వైఎస్ ఆర్ సిపి తిరుపతి పార్లమెంట్ నెల్లూరు జిల్లా మైనారిటీ ప్రదాన కార్యదర్శి డాక్టర్ ఖాదర్ బాషా, ముస్లీం పెద్దలు,యువత,పిల్లలతోఈద్గా జనసందోహంతో కళకళలాడింది. పండుగ సందర్బంగా రాపూరు పట్టణ ప్రధాన మార్గంలో ట్రాఫిక్ అంతరాయం కలగకుండా రాపూరు సిఐ సత్యనారాయణ, ఎస్ఐ వెంకట రాజేష్ తమ సిబ్బందితో పటిష్ట చర్యలు చేపట్టారు.

బోగోలులోభక్తిశ్రద్ధలతోబక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర-బిట్రగుంట: ప్రపంచ దేశాలలో ముస్లింలు పవిత్ర పర్వదినంగా పరిగణించే బక్రీద్ పండుగ వేడుకలనుశనివారం బోగోలు మండలంలో ఘనంగా నిర్వహించారు. ముందు రోజునుండి ఉపవాసాలు ఆచరించారు. పండుగ రోజున ఉదయం నుండి ఈద్గాలు మసీదుల వద్ద ఇమాములు, మతపెద్దలు ముస్లిం భక్తులకు మత సందేశాలను అందిం చారు.శాంతి, సహనం,దాతృత్వంకలిగి,సర్వమానవాళిసామరస్యంతోజీవించాలనిసూచించారు. ప్రార్థనల అనంతరం ఒకరినొకరు ప్రేమతో ఆలింగనం చేసుకున్నారు. సుదూర ప్రాంతాల నుండి వచ్చిన బంధుమిత్రులు, విందు వినోదాలతో బోగోలు పండుగ కళను సంతరించుకుంది.

పంటపాలెంలో వికసిత్ భారత్

విశాలాంధ్ర-ముత్తుకూరు :ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం నెల్లూరు వారి ఆధ్వర్యంలో ముత్తుకూరు మండలంలోని పంటపాలెం గ్రామం రైతు సేవా కేంద్రంలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐఐఆర్ఆర్ కేంద్ర విభాగం శాస్త్రవేత్త నాగేశ్వరరావు, కెవికెనెల్లూరు మత్స్య శాస్త్రవేత్త హరి సాధు ఈ సందర్భంగానాగేశ్వరరావు భూమి పరిరక్షణ గురించి ప్రసంగించారు. అధిక రసాయనక ఎరువులు వాడడం వలన భూమి తన సారవంతాన్ని కోల్పోతుందన్నారు. కావున సహజ సిద్ధమైన ఎరువులను వినియోగించడం, భూసార పరీక్ష ఫలితాల ద్వారా అవసరమైన ఎరువులను వాడడం వలన ఆరోగ్యవంతమైన నాణ్యమైన ఉత్పత్తులను పొందవచ్చని దీనివలన భూమి ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా, తద్వారా ప్రజల యొక్క ఆరోగ్యం కూడా కాపాడే దానికి అవకాశం ఉంటుందన్నారు. సమగ్ర చేపల పెంపకం గురించి హరి సాధు వివరించారు. ఈ కార్యక్రమానికి మండల వ్యవసాయ అధికారిని జోత్స్న రాణి,గ్రామ విఏఏ రమ, రైతు సోదరులు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

విశాలాంధ్ర - ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవపాడు లో ఉన్న ప్రభుత్వ పాఠశాల నందు 2000 సంవత్సరంలో పదవ తరగతి పూర్తి చేస్తున్న పూర్వ విద్యార్థులు 25 సంవత్సరాలు గడిచిన నేపథ్యంలో వైభవంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేస్తున్నారు .ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ గడిచిన 25 సంవత్సరాలుగా వివిధ హోదాలలో, దేశ విదేశాలలో స్థిరపడిన మార్చ్ 2000 సంవత్సరంలో ఉలవపాడు ప్రభుత్వ పాఠశాల లోపదో తరగతి చదివిన మిత్రులందరికీ కార్యక్రమంలో పాల్గొంటున్నారని చిన్ననాటి జ్ఞాపకాలు నెమరు వేసుకొని అప్పటి విద్యాబుద్ధులు నేర్పించి జీవితంలో ఒక అడుగు ముందుకు వేసేందుకు అన్న విధాల సహకారాలు అందించిన ఉపాధ్యాయులను గౌరవించుకొని వారి వారి ఆశీర్వాదాలు తో పాటు మిత్రులను కలుసుకొని వారితో యోక్షేమాలు పంచుకోవడంలో ఈ కార్యక్రమం చాలా ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు ఈ కార్యక్రమానికి మిత్రులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రధానంగా అందరి మనిషి ఎప్పుడూ నవ్వుతూ ఉంటూ అందరినీ నవ్వించే గౌస్ బాషా (గిడ్డే)పాల్గొని మాట్లాడారు నిర్వహకులు తెలిపారు.

బివిఎన్ఆర్ జెడ్పి హైస్కూల్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-కలువాయి: శనివారం రోజు విడుదలైన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ ఫలితాల్లో కలువాయి లోని బీవీఎన్ఆర్ జడ్పీ హైస్కూల్ ప్లస్‌లో ఇంటర్మీడియట్‌లో విద్యార్థుల ప్రతిభ కనబరిచారు. జూనియర్ ఇంటర్ లో పల్లాల ఉషారాణి ఎంపీసీ గ్రూపు నందు 470/463 మార్కులు సాధించి మండల ప్రథమ స్థానంలో నిలబడింది. దీపగ పూజిత బైపీసీ గ్రూపు నందు 440/421 మార్కులు సాధించి అదే కళాశాలకు చెందిన విద్యార్థులు టి. కావ్య ఎంపీసీ గ్రూపులో 470/456 మార్కులు,కే. మౌలిక 470/456 సాధించినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు అబ్బా ఆలీ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యాపకులు ఎంవి ప్రసాద్ రావు, డి. కృష్ణయ్య, యం.రాంబాబు, విద్యార్థులను అభినందించారు.

కిశోర వికాసంపై అవగాహన

విశాలాంధ్ర -ముత్తుకూరు : కిశోర వికాసం పై ప్రతి బాలికకు బాలికకు అవగాహన ఉండాల్సిన అవసరం ఉందని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుబ్బమ్మ తెలిపారు. శుక్రవారం మండలంలోని పంటపాలెం అంగన్వాడీ కేంద్రంలో కిశోర వికాసం పై 11 ఏళ్ల నుండి 18 ఏళ్ల లోపు బాలికలకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని సుబ్బమ్మ తెలిపారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, వ్యక్తిగత పరిశుభ్రత, బాలిక చట్టాలపై అవగాహన, సమాజంలో బాలికలు ఎలా ఉండాలి అనే అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు సుజన, పోలమ్మ, మంజుల, ఆశ వర్కర్ మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో కందుకూరు విద్యార్థుల విజయకేతనం

విశాలాంధ్ర-కందుకూరు: శనివారం విడుదలైన ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లిమెంటరీ ఫలితాలలో కందుకూరు బి ఆర్ ఆక్స్ ఫర్డ్ విద్యార్థులు ఎప్పటిలాగే తిరుగులేని ప్రతిభ కనబరిచారు.జూనియర్ ఇంటర్ ఎంపీసీ విభాగంలో470/466 మార్కులు ముగ్గురు విద్యార్థులు సాధించారు. సాయి గీతిక (466) త్రిష జ్ఞ(466) నేహా(466) జూనియర్ ఇంటర్ బైపీసీ విభాగంలో కనీజ్ ఫాతిమా 440/435తో టాప్ మార్కులు సాధించింది.అలాగే జూనియర్ సిఈసీలో (టౌన్ ఫస్ట్) ఎమ్.సాయి పూజ (467/500) సాధించి ప్రథమ స్థానంలో నిలిచింది.ఎప్పటిలాగే అటు జాతీయస్థాయి ఐఐటి ర్యాంకులతోనూ ఇటు ఐపిఈ మార్కులతోనూ అద్భుత ఫలితాలను సాధిస్తూ.. ఏ ఒక్కరో ఇద్దరో కాకుండా..అత్యధిక విద్యార్థులు టాప్ మార్క్సను సాధిస్తూ తమదైన శైలిలో దూసుకుపోతున్న బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యార్థులను,అందుకు కృషి చేస్తున్న ఉపాధ్యాయులను బిఆర్ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు,కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ జి.బాల భాస్కరరావు, బి.నరేంద్రబాబు లు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

రెండు కార్లు ఢీ.. తృటిలో తప్పిన ప్రమాదం

విశాలాంధ్ర -కలువాయి :మండలంలోని మదన్నగారిపల్లి జాతీయ రహదారిపై రెండు కార్లు ఢీకొన్నాయి. తిరుమల నుండి దర్శి కి వెళుతున్న వాహనాన్ని తెగచర్ల నుండి ఆత్మకూరుకు వెళ్తున్న వాహనం వెనుక నుండి ఢీ కొట్టింది, ఢీకొట్టిన వెంటనే కారుకున్న ఎయిర్ బెలున్స్ ఓపెన్ అవ్వడంతో రెండు కార్లలో వున్న వారికి ఎటువంటి ప్రమాదం జరగలేదు. గ్రామస్థులు సమాచారం మేరకు ఘటన స్థలానికి చేరుకుని పోలీసులు విచారణ చేపట్టారు.

గుర్తు తెలియని వాహనం ఢీ.. రెండు గేదెలు మృతి

విశాలాంధ్ర -కలువాయి :మండలంలోని కుల్లూరు జాతీయ రహదారిపై గుర్తు తెలియని వాహనం ఢీకొని రెండు గేదెలు మృతి చెందాయి మృతి చెందిన గేదెలు ఎవరివో పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

శ్రీ పెంచలకోన క్షేత్రంలో నిత్య అన్న దాన పథకానికి 1,01,116 విరాళం

విశాలాంధ్ర-రాపూరు: మండలంలోని ప్రముఖ పుణ్య క్షేత్రమైన పెంచల కోన దేవస్థానంలో నిత్య అన్నదాన పథకానికి తోపు గుంట, అగ్రహారం వాస్తవ్యులు ఎం. రవీంద్ర బాబు,శ్రీ వేణి కుమారులు కుమార్తె అభయ్ రాయ్, భవిత రూ 1,01,116 చెక్కు రూపంలో డిప్యూటీ కమీష నర్ మరియు కార్యానిర్వాహణాధి కారి పోరెడ్డి శ్రీనివాసులరెడ్డి కి అందజేశారు.

పెంచలకోనకు పోటెత్తిన భక్తజనం..కన్నుల పండువగా నృసింహుని కల్యాణం

విశాలాంధ్ర-రాపూరు: మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన పెంచలకోన దేవస్థానంలో బ్రహ్మోత్సవాలు అనంతరం వచ్చే 4వ శనివారం కావడంతో రాష్ట్ర నలుమూలల నుంచి భక్తులు పెనుశిల లక్ష్మీనర సింహస్వామి, ఆదిలక్ష్మీదేవి, ఆంజ నేయస్వామిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఉదయం 4 గంటలకు స్వామి వారి నిజరూప దర్శనం అభిషేకాలు,సుప్రభాతం, పూలంగిసేవ నిర్వహించారు. ఉదయం 10 గంటలకు స్వామి, అమ్మ వార్ల కల్యాణ మండపానికి వేంచేపు చేశారు. అనంతరం వివిధ ఆభ రణాలు, పుష్పాలతో స్వామి,అమ్మ వార్లను అలంకరించారు. వేదపండితులు,అర్చకులు,మంత్రోచ్ఛరణలు పటిస్తూ కనుల పండువగా కల్యాణం జరిపించారు. రాత్రి 7 గంటలకు ఊంజల్ సేవ, అనంతరం స్వామి, అమ్మవార్లను తిలకించేందుకు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఆలయ డిప్యూటీ కమిష నర్ పోరెడ్డి శ్రీనివాసులు రెడ్డి ప్రత్యక్ష్యంగా పర్వేక్షించారు.

రాష్టస్థాయిలో అత్యుత్తమ మార్కులు

విశాలాంధ్ర-కందుకూరు: ఉమ్మడి ప్రకాశం జిల్లా విద్య వ్యవస్థలో సంచలన విజయాలకు కేరాఫ్ అడ్రస్ నక్షత్ర జేఈఈ అకాడమీ శనివారం ప్రకటించిన ఇంటర్ సప్లిమెంటరీ అండ్ బెటర్మెంట్ -2025 ఫలితాల్లో సాధారణమైన విద్యార్థులతో అసాధారణమైన మార్కులతో జిల్లాస్థాయి రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ మార్కులు సాధించిన నక్షత్ర ఐఐటి జేఈఈ అకాడమీ విద్యార్థులు సిహెచ్ భవిత 470 మార్కులు గాను 466 మార్కులు సాధించారు. జీ ప్రణతి అనన్య ఎం శ్రీధర్మిత కేవీ వర్షిని ఎస్ భవ్యశ్రీ కే జాస్విత సిహెచ్ సుమంత్ బాబు వీరు 470కాను 460 మార్కులు సాధించారు. ఈ సందర్భంగా కళాశాల ఆవరణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డైరెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రస్థాయి నక్షత్ర ఐఐటి జై అకాడమీ విద్యా సంస్థకు గుర్తింపు తీసుకురావడానికి సహకరించిన మా విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు శ్రేయోభిలాషులకు ఈ ఫలితాలు సాధించుటకు సహకరించిన అధ్యాపకులకు అధ్యాపకేతర సిబ్బందికి అభినందనలు తెలియజేశారు. మాకు ఆత్మీయులైన కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో డైరెక్టర్ శ్రీనివాస్ అధ్యాపకులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

అవినీతి డీలర్లను తొలగించాలి

విశాలాంధ్ర-కలువాయి: మండలంలోని గత 20,30 సంవత్సరాలు నుండి వున్న రేషన్ డీలర్లు సుధీర్ఘ కాలంగా జిల్లా స్థాయి అధికారులను మేనేజ్ చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్నారు.ఈ విషయాల గురించి అధికారుల దృష్టికి తీసుకెళుతున్న ఎవరూ పట్టించుకోవడం లేదని. ఎక్కడ రేషన్ బియ్యం దొరికిన కలువాయి మూలాలు ఉన్నాయి. బియ్యం అక్రమ రవాణా జరగకుండా చూడాలని, పై అవినీతి డీలర్లను తొలగించి, మండలంలోని నిరుద్యోగులకు జీవన ఉపాధి కలిపించాలన్నారు. కలువాయి జనసేన పార్టీ మండల అధ్యక్షుడు పెరమకొండ మనోహర్,రాష్ట్ర పౌరసరఫల మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర పౌరసరఫరాల సంస్థ డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాభి రామిరెడ్డి లుకు లైఖ రాసినట్లు తెలిపారు.

రోల్ మోడల్‌గా వీఆర్ హైస్కూల్ - పొంగూరు షరీణి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: దేశంలోని రోల్ మోడల్‌గా వీఆర్సి హైస్కూల్ ఉండబోతుందని రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ కుమార్తె పొంగూరు షరణి తెలిపారు.ఈ సందర్భంగా విఆర్ హై స్కూల్ లో జరుగుతున్న అధునీకరణ పెయింటింగ్ పనులు, గ్రౌండ్‌లో ప్లే ఎక్విప్ మెంట్ ఏర్పాట్లు.. క్లాస్ రూముల్లో డిజిటల్ ఎక్విప్ మెంట్, ఫర్నిచర్ ఏర్పాటుపై పరిశీలించి ఎన్సిసి సిబ్బందికి పలు సూచనలు ఇచ్చారు.. అనంతరం పొంగూరు షరీణి మీడియాతో మాట్లాడారు.మా నాన్న నారాయణ విఆర్సీలోనేచదివి ఉన్నత స్థాయికి ఎదిగారాని.ఆమె కొనియాడారు.. రాష్ట్రానికి గవర్నర్‌ను అందించిన ఘనమైన చరిత్ర నెల్లూరు విఆర్సీకి ఉందని హర్షం వ్యక్తం చేశారు.మూత పడ్డ వీఆర్ హైస్కూల్‌ను నిరుపేదపిల్లలకోసం ఆధునీకరించాలని నాన్న సంకల్పిమనిఅదే బాధ్యతను నకు అప్పగించా రన్నారు.ఆధునీకరణ పనులు పూర్తి కావొచ్చాయన్నారు. ఇంటర్నేషనల్ స్కూల్స్‌కు ధీటుగా వీఆర్సీ రూపుదిద్దుకొంటోందని తెలిపారు.వి ఆర్ హై స్కూల్‌లో ఓపెన్

జిమ్ కూడా ఏర్పాటు చేస్తున్నామనిడిజిటల్ విద్యను పేదపిల్లలకు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. మంచి వాతావరణంలో విద్యా బోధన అందించడమే లక్ష్యం అన్నారు. ఏపీని డిజిటల్ రాష్ట్రంగా చేయాలన్నది సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్, నాన్న సంకల్పం వెల్లడించారు.దేశంలోనే రోల్ మోడల్ గా విఆర్సీ ఉండబోతోందని ఘంటాపధంగా చెప్పారు.

పల్లా సింహాచలం మరణం విచారకరం : వేమిరెడ్డి దంపతులు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు: టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్లా శ్రీనివాస్ తండ్రి ,మాజీ శాసనసభ్యులు పల్లా సింహాచలం మరణం విచారకరమని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. 1994లో నాటి విశాఖపట్నం-2 ఎమ్మెల్యేగా నియోజకవర్గ అభివృద్ధికి ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, విశాఖపట్నంలో ఆయన చేసిన అభివృద్ధి ఇప్పటికీ శాశ్వతంగా నిలిచి ఉందన్నారు. పల్లా శ్రీనివాస్ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూపల్లా సింహాచలం ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థించారు.

మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామి శనివారం ఆదాయం రూ.14,98,455

విశాలాంధ్ర-వలేటివారిపాలెం: మండలంలోని అయ్యవారిపల్లి పంచాయతీలో కొలువుదీరి ఉన్న మాలకొండ శ్రీ మాల్యాద్రి లక్ష్మీ నరసింహ స్వామిదేవస్థానంను దర్శించుకొనుటకు రాష్ట్రం నలుమూలలనుంచి భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చి మొక్కలు తీర్చుకొన్నారు.ఈ శనివారం భక్తుల ద్వారా వివిధ రూపాలలో దేవస్థానానికి వచ్చిన ఆదాయం రూ.14,98,455 ఆదాయం వచ్చినట్లు ఉపకమిషనర్, ఆలయ కార్యనిర్వాహనాదికారి కె.వి.సాగర్ బాబు తెలిపారు. అష్టోత్రం ద్వారా రూ,9550లు,కుంకుమార్చన ద్వారా రూ19,680లు , తలనీలాలద్వారా రూ85,800 లు,వాహన పూజలద్వారా రూ.4,680లు, ప్రత్యేక దర్శనం ద్వారా రూ.5,41,000లు, స్థల పురాణం ద్వారా రూ.540లు,రూముఅద్దెలు ద్వారా రూ.31,330లు, కవర్లు ద్వారా రూ.11,100,లడ్డూ ప్రసాదం ద్వారా రూ2,46,580లు, అన్న ప్రసాదం ద్వారా రూ.5,21,595, విరాళాలు ద్వారా రూ.21, 600,వివాహాలు రూ.5,000 లు,మొత్తం రూ.14,98,455 ఆదాయం వచ్చినట్లు ఉపకమీషనర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.వి.సాగర్ బాబు తెలిపారు.

పెంచలకోన క్షేత్రంలో హైదరాబాద్‌కు చెందిన శ్రీ వైష్ణవ స్వాములచే నామా ఆళ్వార్ తిరునాళ్ స్త్రీ వేడుకలు

విశాలాంధ్ర- రాపూరు : పెంచలకోన క్షేత్రంలో నమా ఆళ్వార్ తిరునక్షత్రం వృత్కరించుకొని నాలాయిర దివ్య ప్రబంధం గణాన్ని (4000 పసురమలను) హైదరాబాదుకు చెందిన శ్రీ వైష్ణవ స్వాములు 6 మంది భాగవతోత్వముగా రోజుకి 800 పాసములు చొప్పున ఐదు రోజుల పాటు ఈ నెల 9వతేది సోమవారం నాటికి ఇది పూర్తి అగులాగా గురువారం ఉదయం నుండి అలంకార మండపంలో అత్యంత వైభవముగా నిర్వహింపబడింది. మన క్షేత్రంలో ఈ నాలాయిరా పూర్తి పాసురములు విన్నవించుట ఇదే మొదటిసారి.జరగబోవు 9వ తేదీ సోమవారం నాటికి ఈ నమాల్వార్ తిరునక్షత్ర మహోత్సవము పూర్తి అవుతున్నది కావున భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ ఉపకమీషనర్, కార్యానిర్వాహణాధి పోరెడ్డి శ్రీనివాసుల రెడ్డి తెలిపారు.

ఘనంగా బక్రీద్ వేడుకలు

విశాలాంధ్ర-అనంతసాగరం: మండల కేంద్రంలో శనివారం ఈద్- ఉల్-అధా వేడుకలు ఘనంగా జరిగాయి. ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో దేవునిపై విశ్వాసాన్ని చాటుకుంటూ, త్యాగానికి మారుపేరుగా ఉన్న బక్రీద్ పర్వదినాన్ని పలు గ్రామాల్లోని ముస్లిం సోదరులు మండల కేంద్రంలోని స్థానిక ఈద్గా వద్దకు చేరుకొని ప్రత్యేక ప్రార్ధనలు జరుపుకున్నారు. ఈద్గా వద్ద పిల్లలు పెద్దలతో కోలాహల వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ బక్రీద్ పండుగా త్యాగనికి, దానధర్మాలకు ప్రతీక అని, నిరుపేద కుటుంబాలకు శక్తి కొద్దీ దానాధర్మాలు చేస్తూ కొంతమంది ఆకలిని తీర్చవచ్చునని, దానగుణం కల్గిన మానవత్వం గొప్పదని తెలుపుతూ, సహృద సోదరభవావంతో మెలగాలని సూచించారు. అనంతరం ఒకరి నొకరు ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-కావలి : దివంగత స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ నాయకులు కామ్రేడ్ వై తారకానాథ్ 21వ వర్ధంతిని పురస్కరించుకొని యస్ బి ఐ మెయిన్ బ్రాంచ్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని స్టాఫ్ యూనియన్ తిరుపతి రీజియన్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ జి యస్ యన్ మూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తారకానాథ్ స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సిబ్బంది సమస్యల పరిష్కారానికి ఎనలేని సేవలు అందించారాని అన్నారు. వారి వర్ధంతి సందర్భంగా కావలి సిబ్బంది, వినియోగదారులు రక్తదానం చేయడం అభినందనీయమని అన్నారు. పలు బ్రాంచులలో ఇతర సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నప్పటికి రక్తదానం అపురూపమైన సేవాకార్యక్రమమని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎక్కువ మంది రక్తదాతలను సమీకరించిన ముంగమూరు గ్రామ మాజీ సర్పంచ్ యన్నాబత్తిన వెంకటేశ్వర్లు, కిరణ్ కుమార్ లను సత్కరించారు. రెడ్ క్రాస్ రక్తకేంద్రం వైద్యాధికారిణి డాక్టర్ రమ్య ఆధ్వర్యంలో 66 మంది రక్తం సేకరించారు. ఈ కార్యక్రమంలో యస్ బి ఐ స్టాఫ్ యూనియన్ తిరుపతి రీజియన్ ఆర్గనైజంగ్ సెక్రటరీ గిరిధర్, కావలి మెయిన్, టౌన్, ట్రంక్ రోడ్డు బ్రాంచ్ ల కార్యదర్సులు శ్రీనివాసులు రెడ్డి, జ్యోస్న, సుమన, పెన్షనర్స్ అసోసియేషన్ నాయకులు ప్రకాశరావు, టి శ్రీనివాసరావు, రెడ్ క్రాస్ చైర్మన్ డి

రవిప్రకాష్, వైస్ చైర్మన్ కె హరినారప రెడ్డి, కోశాధికారి ఆరికట్ల మధుసూదనరావు, పాలకమండలి సభ్యులు యస్కె నయామ్, యన్ ప్రణీత్, టీం సేవియర్స్ తరపున హరిచందన పాల్గొన్నారు.